సంపుటి :02 సంచిక :107 పేజీలు :05

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 13, జూన్ 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 33



## బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టర్ కు అధికారుల శుభాకాంక్షలు

02

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- 16న విచారణకు హాజరు కావాలని పిలుపు
- పాలన చేతగాకనే నాపై కేసులు: కేటీఆర్
- ఈ కేసులో లెడిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం
- ఓటుకు నోటు కేసులో సీఎం ఆ పరీక్షలకు సిద్ధమా?



03



# ప్రజలకు చేరువ చేస్తా

**అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పేయి**

- బాధ్యతలు చేపట్టాక ఉన్నతాధికారులతో సమావేశం
- కమిషనర్ కు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు

02

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని అన్నారు. కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని, మున్సిపల్ సర్వీసులపై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడంతో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం, భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య, చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం, తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, పీఆర్ ఓ ఆయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, ఈఈలు, డీఈలు, ఆర్ ఓలు, ఆర్ ఐలు తదితరులు ఉన్నారు.

-అక్షరదర్బార్, వరంగల్

## వచ్చే వారంలో నోటిఫికేషన్

- మొదట పంచాయతీ, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి
- కాంగ్రెస్ శ్రేణులతో మంత్రి సీతక్క



02

- రాష్ట్రంలో రెండు చోట్ల ఏర్పాటు చేస్తామన్న సర్కార్ ఇటీవల మహబూబ్ నగర్ క్యాంపస్ కు గ్రీన్ సిగ్నల్
- ఎల్కతుర్తి క్యాంపస్ పై ఎలాంటి ప్రకటన లేదు
- కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైనా స్పందన కరువు
- వచ్చే విద్యాసంవత్సరానికైనా నెరవేరేనా?



03

బాసర క్యాంపస్ విస్తరణ హామీ బుట్టదాఖలు

## ఎల్కతుర్తి ట్రిపుల్ ఐటీకి
# ఎగనామం?

బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు అనుసంధానంగా ఉమ్మడి మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాల్లో మరో రెండు క్యాంపస్ లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇటీవల మహబూబ్ నగర్ క్యాంపస్ కు అనుమతులు ఇచ్చినప్పటికీ, ఎల్కతుర్తి క్యాంపస్ పై ఎలాంటి ప్రకటన లేదు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఎల్కతుర్తిలో 100 ఎకరాల విశాలమైన స్థలంలో క్యాంపస్ నిర్మించాలని సర్కార్ స్థల సేకరణ ప్రక్రియ కూడా కొంత చేపట్టింది. కానీ, ఆ తర్వాత పనులు మూలనపడ్డాయి. ఒకవేళ ఇక్కడ క్యాంపస్ ఏర్పాటయితే ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నది. క్యాంపస్ అందుబాటులోకి వస్తే వరంగల్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు చెందిన విద్యార్థులకు మేలు జరిగేది.

– అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

## డబ్బు కోసం మేనత్తను
# హతమార్చిన అల్లుడు

మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసరమైన డబ్బు కోసం మేనత్తను అతిదారుణంగా హత్యచేసి ఒంటి మీద ఉన్న నగలను చోరీ చేసిన మేనల్లుడిని వరంగల్ జిల్లా గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి పోలీసులు రూ.18లక్షల విలువగల సుమారు 170 గ్రాముల బంగారు, 34 గ్రాముల వెండి అభరణాలతో పాటు రూ.పదివేల నగదు, ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుడు వరంగల్ మట్టెవాడ రాజీవ్ కాలనీకి చెందిన రేకులపెల్లి ప్రణయ్ గా పోలీసులు ప్రకటించారు. -అక్షరదర్బార్, హనుమకొండ



- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- రూ.18 లక్షల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

05

# వచ్చే వారంలో 'స్థానిక' నోటిఫికేషన్

- మొదట పంచాయతీ, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి
- కాంగ్రెస్ శ్రేణులతో మంత్రి సీతక్క

అక్షరదర్బార్, కొత్తగూడ: స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కండి. వచ్చేవారం నోటిఫికేషన్ రానుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పర్యటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు. మొదట పంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు జరుగుతాయని ఆమె పార్టీ శ్రేణులకు చెప్పారు. సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని, జూలై నెలలోపు ఎన్నికలు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నట్లు తెలిసింది. వారంలో పంట పెట్టబడి కోసం రైతులకు ప్రభుత్వం రైతు భరోసా అందజేయనుందని, ఆ తర్వాత నోటిఫికేషన్ రాగలదని ఈ సందర్భంగా సీతక్క పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు వెల్లడవుతుంది.






# 15 నుంచి స్పెషల్ క్యాంపులు

- గిరిజన గ్రామాల్లో సౌకర్యాలు కల్పించాలి
- సమీక్షలో జిల్లా కలెక్టర్ సత్యశారద




అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో గిరిజనులకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించుటకు జూన్ 15 నుండి 30 వరకు గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టరేట్ లో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎంజనమన్) నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎంజన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డిఏజేజియూఏ (దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న 15 మండలాలైన నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట, గోవిందపురం గ్రామాలు, రాయపర్తి మండలంలోని పోతిరెడ్డిపల్లి, జగన్నాథపల్లి గ్రామాలు , గీసుగొండలోని నందనాయక్ తండా, నర్సంపేటలోని రాజుపేట్, ఖానాపూర్ లోని డబీర్ పెట్, మంగలవారిపేట, చెన్నారావుపేటలోని అమినాబాద్, ఎల్లారిగూడెం, నెక్కొండ మండలంలోని పత్తిపాక, గొట్లకొండ, బొల్లికొండ, పర్వతగిరి మండలంలోని నారాయణపూర్, రావూరు గ్రామాలను ఎంపిక చేసుకున్నామని, ఆయా గ్రామాల్లో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాల్లో జూన్ 15 నుండి జూన్ 30వ తేదీ వరకు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డీఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షమ ఫలాలను ప్రజలకు చేరువ చేస్తా

- బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్
- తొలిరోజు ఉన్నతాధికారులతో సమావేశం

అక్షరదర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పాయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, పీఆర్ ఓ ఆయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, ఈఈలు, డీఈలు, ఆర్ ఓలు, ఆర్ ఐలు తదితరులు ఉన్నారు.

# బీజీ-3 కాటన్ సీడ్ పట్టివేత?

- ప్యాకెట్ల తయారీ ఇంటిపై దాడి
- పోలీసుల అదుపులో విత్తన వ్యాపారి!

అక్షరదర్బార్, చెన్నారావుపేట: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలోని ఓ ఇంటిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి జరిపి స్థానికంగా అమ్మటానికి ప్రభుత్వ అనుమతి లేని బీజీ-3 పత్తి విత్తనాల ప్యాకెట్లను కొన్నింటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం పక్కా సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం జల్లి గ్రామంలోని ఓ ఇం టిపై దాడి జరిపారు. అనుమతి లేని బీజీ-3 పత్తి విత్తన ప్యా కెట్లను కొన్నింటిని, వీటిని ప్యాకెట్లలో నింపేందుకు, విత్తన ప్యా కెట్ల తయారీకి ఉపయోగిస్తున్న సామాగ్రిని టాస్క్ ఫోర్స్ పో లీసులు స్వాధీనం చేసుకున్నారు. బిజీ-3 పత్తి విత్తనాలను ప్యా కెట్ల ద్వారా అమ్ముతున్న జల్లి గ్రామంలోని ఓ వ్యాపారిని కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. సదరు వ్యాపారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. అయితే జల్లి గ్రామంలో ఎప్పటినుం చి బీజీ-3 పత్తి విత్తనాల తయారీ జరుగుతుంది, ఎన్ని ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగింది?, ఈ వ్యవహారంలో ఎవరెవరికి సంబంధం ఉంది? అనే కోణంలో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. బీజీ-3 పత్తి విత్తనాలు పట్టుకున్న విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యుత్ షాక్ తో గేదె మృతి

అక్షర దర్బార్, పరకాల : నడికూడ గ్రామానికి చెందిన తాళ్ళ అశోక్ బర్రె శుక్రవారం రోజు మధ్యాహ్నం బర్రెల మందలో మేత మేస్తుండగా నడికూడ చౌటపర్తి మధ్యలో నల్ల చెరువు దగ్గర విద్యుత్ నిర్లక్ష్యంగా వల్ల విద్యుత్ షాక్ తో ఒక మూగాజీవి ప్రాణం కోల్పోయింది. దాని విలువ సుమారు 50000 ఉంటుందని బర్రె యజమాని కన్నీరు మున్నేరుగా విలపించారు. అధికారులు ఇప్పటికైన చొరవ తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.



# 33/11 కేవీ ఫీడ్ బ్యాక్ లైన్ ప్రారంభం

**వెంకటేశ్వర పల్లి నుండి వేములపల్లి కి విద్యుత్ లైన్ అనుసంధానం**


అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ కు శుక్రవారం పరకాల మండలం వెంకటేశ్వర్ల పల్లె సబ్ స్టేషన్ నుండి 33/11 కెవి విద్యుత్ లైన్ ను నూతనంగా అనుసంధానం చేశారు దీనివల్ల మొట్ల పల్లి చిట్యాల సబ్ స్టేషన్లలో విద్యుత్తు అంతరాయం కలిగితే.. వెంకటేశ్వర్ల పల్లి సబ్ స్టేషన్ నుండి వచ్చే విద్యుత్ లైన్ ద్వారా మండలంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించటానికి నూతనంగా వెంకటేశ్వర పల్లి నుండి వేములపల్లి కి అనుసంధానం చేసినట్లు విద్యుత్తు ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీఈఎస్ సీడీఈ, ఏడీఈ, ఏఈ మండల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌కు మరోసారి
# ఏసీబీ నోటీసులు

- 16న విచారణకు హాజరు కావాలని పిలుపు
- పాలన చేతగాకనే నాపై కేసులు: కేటీఆర్
- ఈ కేసులో లైడిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం
- ఓటుకు నోటు కేసులో సీఎం ఆ పరీక్షలకు సిద్ధమా?

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఫార్ములా- ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నది. మే 26న ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసులు ఇవ్వగా, తనకు విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని, కాబట్టి విచారణకు హాజరుకాలేనని, తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానమిచ్చారు. ఇటీవల విదేశాల నుంచి వచ్చిన ఆయనకు ఏసీబీ విచారణకు నోటీసులు అందించింది. నోటీసులపై కేటీఆర్ స్పందిస్తూ.. 'బాధ్యత ఉన్న పౌరుడిగా నేను విచారణకు హాజరవుతా. పాలన చేతకాక సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల దృష్టి మళ్లించేందుకే నాపై కేసులు బనాయించారు. ఓటుకు నోటు కేసులో ఏసీబీ సీఎంను సైతం విచారిస్తోంది. నేను సీఎంకు సవాల్ విసురుతున్నా. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నాం. లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. సీఎం గారు మీరు సిద్ధమా? జడ్జి సమక్షంలో ఇద్దరం లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకుందాం. టీవీల్లో లైవ్‌గా చూపిద్దాం. లైడిటెక్టర్ పరీక్షలు చూసి ఎవరు నేరస్తులో ప్రజలే నిర్ణయిస్తారు. నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకునే ధైర్యం మీకుందా? పదే పదే విచారణలతో ప్రజాధనం వృథా చేస్తున్నారెందుకు?" అని ప్రశ్నించారు.







# ఎల్కతుర్తి ట్రిపుల్ ఐటీకి
# ఎగనామం?

## బాసర క్యాంపస్ విస్తరణ హామీ బుట్టదాఖలు

- రాష్ట్రంలో రెండు చోట్ల ఏర్పాటు చేస్తామన్న సర్కార్ ఇటీవల మహబూబ్ నగర్ క్యాంపస్ కు గ్రీన్ సిగ్నల్
- ఎల్కతుర్తి క్యాంపస్ పై ఎలాంటి ప్రకటన లేదు
- కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైనా స్పందన కరువు
- వచ్చే విద్యాసంవత్సరానికైనా నెరవేరేనా?

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు అనుసంధానంగా ఉమ్మడి మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాల్లో మరో రెండు క్యాంపస్ లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇటీవల మహబూబ్ నగర్ క్యాంపస్ కు అనుమతులు ఇచ్చినప్పటికీ, ఎల్కతుర్తి క్యాంపస్ పై ఎలాంటి ప్రకటన లేదు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఎల్కతుర్తిలో 100 ఎకరాల విశాలమైన స్థలంలో క్యాంపస్ నిర్మించాలని సర్కార్ స్థల సేకరణ ప్రక్రియ కూడా కొంత చేపట్టింది. కానీ, ఆ తర్వాత పనులు మూలనపడ్డాయి. ఒకవేళ ఇక్కడ క్యాంపస్ ఏర్పాటయితే ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నది. క్యాంపస్ అందుబాటులోకి వస్తే వరంగల్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు చెందిన విద్యార్థులకు మేలు జరిగేది.

### - ప్రక్రియ మొదలుపెట్టి..

క్యాంపస్ ఏర్పాటుకు సర్కార్ బాసర ట్రిపుల్ ఐటీ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్టీయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ తో ఒక కమిటీ కూడా వేసింది. ఆ కమిటీ మార్చి 13న హనుమకొండ జిల్లాకు వచ్చారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి బస్టాండ్ సమీపంలోని 60 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలం అన్నివిధాలా అనుకూలంగా ఉన్నా... భవిష్యత్తు అవసరాలకు మరో 40 ఎకరాలు అవసరమని కమిటీ సూచించినట్లు సమాచారం. ప్రొఫెసర్లు ఇదే రోజు హనుమకొండ కలెక్టరేట్‌లో అప్పటి కలెక్టర్ ప్రావీణ్యతో సమావేశమయ్యారు. ట్రిపుల్ ఐటీ ఎక్స్‌టెన్షన్ క్యాంపస్ ఏర్పాటు గురించి కలెక్టర్‌కు వివరించారు. ఎల్కతుర్తిలో గుర్తించిన భూముల గురించి కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ విస్తరణకు భూమిని కేటాయించాలని వారు కోరారు. కలెక్టర్ ప్రావీణ్య, ఎల్కతుర్తి మండల అధికారులు, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డితో ప్రభుత్వ భూముల గురించి చర్చించారు. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని అప్పగించడానికి అంగీకారం తెలిపారు. రెండేళ్లలో క్యాంపస్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాకు వచ్చారు.

### - ఎన్నికల హామీ హుళక్కేనా?

రాష్ట్రంలో బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కాకుండా, దానికి అనుసంధనంగా మరో నాలుగు కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్లను నెలకొల్పుతామని కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొంది. ఈ క్రమంలో గత సెప్టెంబరులో జరిగిన విద్యా సంస్కరణల మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో ప్రస్తుతానికి రెండు ప్రాంగణాల ఏర్పాటుపై చర్చ జరిగింది. ప్రస్తుతం బాసర క్యాంపస్ లో ఏటా 1,500 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులు చదివే 9 వేల మంది విద్యార్థులతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోతోంది. దీనికితోడు ఇక్కడ కేవలం బీటెక్... అదీ సంప్రదాయ ఇంజినీరింగ్ కోర్సులు మాత్రమే ఉన్నాయి. వాటికి అదనంగా బీటెక్ బయోటెక్నాలజీ, బయో మెడికల్, బయో ఇన్‌ఫర్‌మేటిక్స్, ఫార్మా టెక్నాలజీ లాంటి ఇంజినీరింగ్, బయో సైన్స్ రెండింటి సమ్మేళనంతో మల్టీ డిసిప్లెనరీ కోర్సులను ప్రవేశపెట్టాలని ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదించింది. దీంతో మరో రెండు ఆర్జీయూకేటీ ప్రాంగణాలను ప్రారంభించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. రెండు క్యాంపస్ ల ఏర్పాటుకు రూ.500 కోట్ల నిధులు అవసరమని కూడా అంచనా వేసింది. క్యాంపస్ ల నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.35 కోట్లు ప్రతిపాదించింది. కానీ, ఆ నిధులు ఇప్పుడున్న బాసర క్యాంపస్ కే సరిపోవు. దీంతో కొత్త ప్రాంగణాలు ఈ విద్యా సంవత్సరంలో వచ్చే అవకాశం లేదనేది స్పష్టమవుతున్నది.

# సీఎం నుండి విద్యాశాఖ
# తొలగించండి

- నూతన విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- బీఎస్ యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ ముఖ్యమంత్రి చేతిలో ఉన్న విద్య అభివృద్ధికి నోచుకోలేకపోయిందని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతిలో విద్యాశాఖ ఉన్నా కూడా గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయడం లేదని మండిపడ్డారు. దీంతో విద్యార్థులు పైచదువులు చదవలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
# కేటాయించాలి



అక్షర దర్బార్, చిట్యాల : ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా అర్హత కలిగిన నిరుపేదలకు ఇవ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనేక అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. గుంట భూమి కూడా లేని పేదల పేర్లు తొలగించి భూస్వాములకు కేటాయించారని ఆరోపించారు. ఇప్పటికైనా న్యాయ విచారణ చేసి అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, యూత్ మండల అధ్యక్షులు నవీన్ తదితరులు ఉన్నారు.

# డీకే అరుణను కలిసిన
# ఆర్పీ సంగీత

అక్షర దర్బార్, పరకాల : ఇటీవలే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్ గా ఎంపికైన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ నాయకురాలు సంగీత మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



# స్వచ్ఛ వర్కర్లకు పారిశుధ్యంపై శిక్షణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎంఆర్సీలో పాఠశాల పారిశుధ్యంపైన స్వచ్ఛ వర్కర్లకు పారిశుధ్యంపై శిక్షణ కార్యక్రమం పరకాల ఎంఈఓ రమాదేవి అధ్యక్షతన నిర్వహించగా ఆర్పీ భిక్షపతి, స్కావెంజర్ సందీప్ శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన పరిసరాలు కూడా ఉండాలని, పరిశుభ్రతను స్వచ్ఛ వర్కర్లు నిర్వహించాలని హెచ్ఎంలు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.



# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**- తహసీల్దార్ కల్వల సత్యనారాయణ**



అక్షర దర్బార్,శాయంపేట : భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలం లోని కొత్తగట్టు సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని రైతుల సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు.భూ సమస్యలకు సంబంధిం చిన సుమారు 80 దరఖాస్తు లను గ్రామంలోని రైతులు అర్జీ చేసుకున్నట్లు ఎమ్మార్వో వెల్ల డించారు. దీంతో ఎనిమిది గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 1,710 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంఆర్ఐ రమేష్ ఖన్నా, ఏఎస్ఓ ప్రవీణ్, నాగరాజు, శ్రీను, విజయ్, రాజు, శశికాంత్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అందజేత




అక్షర దర్బార్ చిట్యాల : ఎనిమిది నెలల క్రితం పోగొట్టు కున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి బాధితుడికి చిట్యాల పోలీసులు శుక్రవారం అప్పగించారు. చిట్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి జడల్ పేట గ్రామానికి చెందిన దొడ్ల రమణారెడ్డి తను 8 నెలల క్రితం పోగొట్టుకున్న రియల్ మీ ఫోన్ ని ఈరోజు అప్పగించడం జరిగింది. అట్టి మొబైల్ ని పోర్టల్ ద్వారా చిట్యాల కానిస్టే బుల్ లాల్ సింగ్ గుర్తించి తీసుకురాగా హెడ్ కానిస్టేబుల్ చిట్యాల ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు బాధి తుడికి అందజేశారు.


www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- **విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
- **మహిళలు పొదుపు సంఘాల్లో చేరాలి**
- **మంత్రి సీతక్క**



అక్షర దర్బార్, మహబూబాబాద్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశా లలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధి కారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్ ఉన్నారు.

### అక్షరాభ్యాసం చేయించిన మంత్రి సీతక్క

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంపీయూపీఎస్ కొత్తగూడ పాఠశాలలో శుక్రవారం బడి బాట' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరిగింది. కార్యక్రమంలో సామూహిక అక్ష రాభ్యాస కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "పిల్లల భవిష్య త్తు ఉజ్వలంగా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి 'బడి బాట'లో భాగస్వాములవ్వాలి" అని తల్లిదండ్రు లకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, "ప్రతి పాఠశాల నూతన విద్యా రంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థు లకు బలమైన పునాది వేయాలి" అని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, ఎంఈఓ గుమ్మడి లక్ష్మి నారాయణ, రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లలిత పాల్గొన్నారు.



# రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్**

దుగ్గొండి అక్షర దర్బార్ : లాభ సాటి వ్యవసాయ విధానం కోసం రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పిలుపునిచ్చాడు. శుక్రవారం దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రైతుల హక్కులపై షార్ట్ ఫిలింను సంఘ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్ మాట్లాడుతూ 70 శాతం మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టి వేయబడు తోందని, మారుతున్న సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. నిరుద్యోగ నిర్మూలనకు లాభసాటి వ్యవసాయమే పరిష్కారమని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య సంఘ మండల అధ్యక్షులు లడే మోహన్ రావు జిల్లా కమిటీ సభ్యులు గుండెకారి రాజేశ్వరరావు, మూర్తల రవీందర్ బుస్సరి బాబురావు, శిరూరి రాజేశ్వరరావు, కిటికే సంజీవరావు, కిటికే రాజేశ్వరరావు, వాడికారి బాపూరావు, రైతులు పాల్గొన్నారు

# ప్రథమ చికిత్స కేంద్రాలపై కొరఢా

- **అక్రమంగా నిర్వహిస్తున్న కేంద్రాల సీజ్**
- **రూల్స్ పాటించకుంటే చర్యలు తప్పవు**
- **మహబూబాబాద్ డీఎంహెచ్ఓ రవి రాథోడ్**
- **దోర్నకల్ లో ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీ**



మహబూబాబాద్ : ప్రథమ చికిత్స కేంద్రాలపై మహబూబాబాద్ జిల్లా డీఅండ్హెచ్ఓ కొరఢా ఝులి పించారు. నిబంధనలు పాటించని కేంద్రాలను సీజ్ చేశారు. శుక్రవారం దోర్నకల్ మండలంలోని సర్వర్, మసూద్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కించే ఐ.వి స్టాండ్ లను మరియు ఇంతకు ముందు వాడిన సెలైన్ బాటిల్స్ గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ దోర్నకల్ లో ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తు న్నాయని, ఆర్ఎంపీలు తమ పేరు ముందు "డాక్టర్" అని రాసుకోకూడదని ప్రథమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై "ఫస్ట్ ఎయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రం" అని మాత్రమే ప్రదర్శించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్, రాకేష్ పాల్గొన్నారు.

# విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**
- **కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం**



అక్షరదర్బార్, రఘునాధపల్లి: రఘునాథపల్లి మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్నతో కలిసి సందర్శించారు. పాఠశాలలోని గదులపై బొమ్మల చిత్రీకరణను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులకు చేపడుతున్న బోధన పరిశీలించారు. వాటికి సరైన సమాధానాలు ఇవ్వడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరా భ్యాసం చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వివరిస్తూ గతంలో 48 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం 98 విద్యార్థు లతో ఉందని, మరింత శాతం నమోదుకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా లభిస్తున్నదని వివరించారు. అనంతరం బడిబాట కోసం కృషి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలెక్టర్ కొనియాడారు. ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్ని సౌకర్యాలతో విద్యను అంది స్తుందన్నారు. పాఠశాల ఆవరణ పరిశీ లిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని మరుగుదొడ్ల నిర్మాణా లను కూడా నిర్మిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేప ట్టేందుకు అంచనాలు రూపొందించి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి బోజన్న, మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట'లో పాల్గొన్న డీఈఓ వాసంతి

**ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన డీఈవో**

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలంలోని, ప్రాధమిక పాఠశాల, పరకాల పట్టణంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సాముహిక అక్షరాబ్యాసం, ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించి అతిధుల చేతుల మీదుగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి , పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంఈఓ రమాదేవి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పరకాల మధు , పాఠశాల శ్రేయోభిలాషులు మార్క ఉమా రఘుపతి గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.








# డబ్బు కోసం మేనత్తను హతమార్చిన అల్లుడు

- **నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు**
- **రూ.18 లక్షల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం**

అక్షరదర్బార్, హనుమకొండ:
మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసరమైన డబ్బు కోసం మేనత్తను అతిదారుణంగా హత్యచేసి ఒంటి మీద ఉన్న నగలను చోరీ చేసిన మేనల్లుడిని వరంగల్ జిల్లా గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి పోలీసులు రూ.18లక్షల విలువగల సుమారు 170 గ్రాముల బంగారు, 34 గ్రాముల వెండి అభరణాలతో పాటు రూ.పదివేల నగదు, ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుడు వరంగల్ మట్టెవాడ రాజీవ్ కాలనీకి చెందిన రేకులపెల్లి ప్రణయ్ గా పోలీసులు ప్రకటించారు. ఈ అరెస్టుకు సంబందించి ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శుక్రవారం మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ నెల 7న గీసుగొండ మండలం స్థంబంపల్లి గ్రామంలో వృద్ధురాలు కొచన స్వరూప (70)ని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లు మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డీసీపీ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు ప్రస్తుతం తమ వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని వృద్ధురాలిని దారుణంగా హత్య చేసింది మృతురాలి మేనల్లుడైన వరంగల్ మట్టెవాడ రాజీవ్ కాలనీలో నివాసం ఉండే రేకులపెల్లి ప్రణయ్ అని దర్యాప్తులో నిర్ధారణకు వచ్చారు. దీంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం ఉదయం అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. అయితే నిందితుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు. తన జల్సాలతో పాటు ద్విచక్ర వాహనం కోనుగోలు చేసేందుకు ఇతరుల వద్ద పెద్ద మొత్తంలో అప్పు చేసాడు. డబ్బులు తిరిగి ఇవాల్సిందిగా డబ్బు అప్పు ఇచ్చిన వాళ్లు ఒత్తిడి తీసుకరావడంతో, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించేందుకుగాను తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. గీసుగొండ, మట్టెవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున మొత్తం నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. అయినా అప్పులు తీరకపోవడంతో పాటు జల్సాలు మరింత చేయసాగాడు. ఈ క్రమంలో స్థంబంపల్లి గ్రామంలో ఒంటరిగా నివాసం ఉంటున్న మృతురాలైన తన మేనత్తపై నిందితుడి దృష్టి పడింది. ఆమె వద్ద పెద్ద మొత్తంలో డబ్బు వుంటుందని, ఆమెను చంపి డబ్బు, బంగారం దోచుకోవచ్చనే ఆలోచనతో నిందితుడు ఈ నెల 7న తన మేనత్త వద్దకు వస్తున్నట్లు సమచారం ఇచ్చాడు. స్థంబంపల్లి వెళ్ళే మార్గంలో మద్యం దుకాణంలో రెండు బీరు సీసాలను కొనుగోలు చేసి వాటితో తన మేనత్త వద్దకు సంఘటన జరిగిన రోజు సాయంత్రం చేరుకున్నాడు. నిందితుడు అదే రోజు మేనత్తతో కలిసి మద్యం సేవించిన అనంతరం మృతురాలి ఇంట్లోనే నిద్రించాడు. మృతురాలైన మేనత్త గాడ నిద్రపోతున్నదని నిర్ధారించుకున్న నిందితుడు వ్యాయామం సామగ్రి అయిన డంబెల్‌తో మేనత్త తలపై కొట్టడంతో మృతురాలు స్వరూప సంఘటన స్థలంలోనే మరణించింది. తన మేనత్త మరణించినట్లు నిర్ధారించుకొని నిందితుడు ప్రవీణ్ మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు అభరణాలతో పాటు ఇంట్లోని వెండి సామాను, కొంత డబ్బును దోచుకెళ్ళాడు. హత్య చేసే క్రమంలో తన చేతికి గాయం కావడంతో నిందితుడు వరంగల్‌లోని తన ఇంటికి తిరిగి వచ్చి తన ఒంటిపై ఉన్న రక్తమరకలతో కూడిన బట్టలను విప్పేసి అనంతరం స్థానిక ఎంజీఎం ఆసుపత్రికీ వెళ్లి చేతికి చికిత్స చేయించుకున్నాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కబరిచన గీసుగొండ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డీసీపీ అభినందించారు.



# విద్యుత్తు సబ్ స్టేషన్‌కు దారి ఏర్పాటు..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవపేట గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసే విద్యుత్ సబ్ స్టేషన్ కు అదే గ్రామానికి చెందిన చిలుముల రాజ పోషయ్య సహకారంతో దారిని ఏర్పాటు చేశారు. శుక్రవారం విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామం 33/11 కేవీ కరెంట్ సబ్ స్టేషనన్ కు భూమి కేటాయించినప్పటికీ దారి లేకపోవడంతో స్పందించిన రాజ పోషయ్య తన భూమి నుండి దారి ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయడంతో సబ్ స్టేషన్ కు దారి ఏర్పాటు తేలికైపోయింది.

# 100 రోజులు ప్రణాళికను పరిశీలించిన నోడల్ అధికారి

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ మున్సిపల్ ప్రాంతాల అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 12వ రోజు శుక్రవారం నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ పరకాల మున్సిపాలిటీ పరిశీలించడం జరిగింది. తొలుత కార్యాలయంలో స్వయం సహాయ సంఘాలు, మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ 100 రోజుల ప్రణాళికలో స్వయం సహాయక సంఘాల మెప్మా సిబ్బంది అవలంబిస్తున్న పాత్రను నోడల్ అధికారికి వివరించారు. పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షించారు.

# స్వచ్ఛ వర్కర్లకు పారిశుధ్యంపై శిక్షణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎం ఆర్ సి లో పాఠశాల పారిశుధ్యం పైన స్వచ్ఛ వర్కర్లకు పారిశుధ్యంపై శిక్షణ కార్యక్రమం పరకాల ఎంఈఓ రమాదేవి అధ్యక్షతన నిర్వహించగా ఆర్పి బిక్షపతి, స్కావెంజర్ సందీప్ శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకర మైన పరిసరాలు కూడా ఉండాలని, పరిశుభ్రతను స్వచ్ఛ వర్కర్లు నిర్వహించాలని హెచ్ఎంలు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.

# పాఠశాలల్లో అక్షరాభ్యాసం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో లింగాల కుమారస్వామి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నర్సింగాపూర్, మొట్లపల్లి, పెద్దకోమటిపల్లి, పిడిసిల్ల, ములకలపల్లి, తదితర పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నసీరోద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేపించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిక్షపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనసూర్య, పంచాయతీ కార్యదర్శి రాధిక, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ మేకల రమేష్ నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎటువంటి చెడు అలవాట్లకు అలవాటు పడొద్దు అని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి సమీరా జోష్ణ వాసాల వెంకటేశ్వర్లు రాజు శివ దివ్య శ్రీలత ప్రసన్న భాస్కర్ రామస్వామి పుట్టరాజు ఎండి షబీరుద్దీన్ పాల్గొన్నారు

# తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని జూబ్లీనగర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి రాములు (50) ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి కింద పడి మృతి చెందాడు. రాములు రోజు వారీగానే తాటి కల్లు గీసేందుకు శుక్రవారం తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారి ఒక్కసారిగా కిందపడి మృతి చెందాడు. మృతుడికి భార్య రమ, కుమారుడు,కూతురు ఉన్నారు. భార్య రమ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915